W W W.EPAPER.MAHADAILY.COM
మహా పత్రిక
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
10-7-2025





02

## యువతకు స్వయం ఉపాధి అవకాశాలు

వైరా నియోజకవర్గంలో నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించేందుకు టీం గరుడ స్వచ్ఛంద సంస్థ సహకారంతో "ఆరోగ్య మిత్ర డిజిటల్ హెల్త్ కోఆర్డినేటర్" ప్రాజెక్టును ప్రారంభించారు. ఈ ఉపాధి అవకాశాల పోస్టర్ను మంగళవారం వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు.



07

## ఖమ్మం సర్కిల్‌లో కొత్తగా 18 సబ్‌స్టేషన్లు

### మెరుగైన విద్యుత్ సరఫరాకు బాట

ఖమ్మం సర్కిల్ పరిధిలో నూతనంగా 18 విద్యుత్ సబ్ స్టేషన్లు మంజూరు కావడంతో విద్యుత్ వినియోగదారులకు మరింత మెరుగైన, నాణ్యమైన సేవలు అందనున్నాయి. ప్రస్తుతం ఈ సబ్‌స్టేషన్‌ల నిర్మాణ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని, భవిష్యత్ విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని వేగంగా పూర్తి చేస్తున్నామని సూపరిం టెండింగ్ ఇంజనీర్ ఇనుగుర్తి శ్రీనివాసాచారి వెల్లడించారు.



04

## దేశవ్యాప్తంగా ఉద్యమ జ్వాల

### కార్మిక కోడ్లకు వ్యతిరేకంగా ఖమ్మం నుంచే ప్రతిధ్వని

దేశంలో కార్మిక హక్కుల ఉల్లంఘనపై దేశవ్యాప్తంగా ఉద్యమ బాహుళ్యంగా ఊపందుకుంది. కేంద్ర ప్రభుత్వం తీసుకురావాలని ప్రయత్నిస్తున్న నాలుగు కార్మిక కోడ్లను నిరసిస్తూ మంగళవారం ఖమ్మం నగరంలో కార్మిక సంఘాలు, రైతు సంఘాలు, ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు, ఉద్యోగ సంఘాలు, జర్నలిస్టు సంఘాలు కలిసి భారీ ర్యాలీ నిర్వహించాయి.



09

# బినామీ నాటకం

### పేదల భూములపై రాజకీయ అరాచకం

- అసైన్ భూములు అసహాయుల కలలు ఛిన్నాభిన్నం
- బినామీలకు ముడిపడిన అధికార వ్యవస్థ
- మహాపత్రిక బ్లాస్ట్‌కి భయపడుతున్న నేతల ముఠా

ఉదయనగర్ ఒక మానవతా విపరీత కథనానికి కేంద్ర బిందువు. ప్రభుత్వ భూములను పేదలకు ఇవ్వాల్సిన నైతిక బాధ్యతను మరిచిన అధికార యంత్రాంగం - రాజకీయ బలగాల ఒత్తిడికి లొంగి అసైన్ భూములను అక్రమార్కులకు బినామీగా తాకట్టుపెట్టింది. అమాయ కుల ఆర్థిక అసహాయతను ఆసరాగా తీసుకుని "తృణప్రహ్వా" ఒప్పిం చించి పేదల కలలపై పెనుబలాదూర్ వేశారనేది అసలు సంగతి. ఈ భూముల్లో ఇప్పుడు రాజకీయ నేతలు, డాక్టర్లు, రియల్టర్లు వెంచర్‌లు పెట్టి వందల కోట్లకు విలువైన రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని సాగిస్తున్నారు.

### ఉదయనగర్ అసైన్ భూముల్లో బినామీ చతురంగం

ఖమ్మం నగర పరిధిలోని పువ్వాడ ఉదయనగర్‌లో 150 ఎకరాలకుపైగా విలువైన ప్రభుత్వ భూములు నిరుపేదలకు ఇచ్చిన అసైన్ భూములుగా ఉన్నా ఇప్పుడు అవి బినామీల చేతుల్లోనివయ్యాయి. అసలు లబ్ధిదారులైన పేదలు ఇప్పుడు సైడులో ఉండి, రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు, ప్రభుత్వ ఉద్యోగులు ఆ భూములను దర్జాగా తమ పేరిట మార్చుకొని, కోట్లాది రూపాయల వెంచర్ వ్యాపారానికి మార్గం వేసిన వాస్తవం వెలుగులోకి వచ్చింది.

# యువతకు స్వయం ఉపాధి అవకాశాలు

## వైరా నియోజకవర్గంలో 150 మందికి అవకాశం



**వైరా, మహా:** వైరా నియోజకవర్గంలో నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించేందుకు టీం గరుడ స్వచ్ఛంద సంస్థ సహకారంతో "ఆరోగ్య మిత్ర డిజిటల్ హెల్త్ కోఆర్డినేటర్" ప్రాజెక్టును ప్రారంభించారు. ఈ ఉపాధి అవకాశాల పోస్టర్ను మంగళవారం వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమేనన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఐదు వేల మందికి ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు అందించాలన్న లక్ష్యంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో వైరా నియోజకవర్గానికి 150 ఉద్యోగాలు కేటాయించబడినట్లు తెలిపారు. ఆరోగ్య రంగంలో యువతను స్వయం ఉపాధితో ఎదిగించేలా ఈ డిజిటల్ కోఆర్డినేటర్ ప్రోగ్రాం రూపుదిద్దుకుంది. యువత కేవలం ఉద్యోగార్ధులుగా మిగిలిపోకుండా, ఆరోగ్య సేవల రంగంలో స్వంత వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకునే స్థాయికి చేరేలా మారాలని, దీనికి పూర్తి శిక్షణ, సాంకేతిక మద్దతు కూడా ఇవ్వబడుతుందని ఎమ్మెల్యే రాందాస్ పేర్కొన్నారు. ఈ సేవల ద్వారా నెలకు 20,000 నుండి 30,000 రూపాయల వరకు ఆదాయం పొందే అవకాశముందని చెప్పారు. స్వయం ఉపాధి ద్వారా స్థానిక గ్రామాల్లోనే పని చేసే అవకాశం కల్పించబోతున్నామని, దీన్ని వినియోగించుకునే ప్రతి యువకుడు తన కుటుంబాన్ని, సమాజాన్ని అభివృద్ధిపథంలో నడిపించగలడన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన విద్యార్హతలు ఫార్మసీ, పారామెడికల్, నర్సింగ్ లేదా ఏదైనా డిగ్రీగా నిర్ణయించారు. దరఖాస్తుదారుల వయస్సు 18 నుండి 50 సంవత్సరాల మధ్య ఉండాలి. సమ భావన సంఘ సభ్యులు లేదా వారి కుటుంబ సభ్యులకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు వెల్లడించారు. యూనిట్ ఖర్చు రూ.50,000 కాగా, అర్హులైన వారికి రుణ సదుపాయం కూడా కల్పించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. దరఖాస్తులను జూలై 10వ తేదీ నుండి వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నమోదు చేసుకోవచ్చు. చివరి తేదీగా జూలై 15వ తేదీని ప్రకటించారు. ఈ సందర్భంగా టీం గరుడ మేనేజర్ నరసింహారావు, డాక్టర్ బి. నరేష్, వైరా ఎస్ఐ పి. రామారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సూరంపల్లి రామారావు, వైరా పట్టణ అధ్యక్షుడు ఏదునూరు సీతారాములు, పాలేటి నరసింహారావు, కోసూరి శ్రీనివాసరావు, దార్న రాజశేఖర్, స్వర్ణ నరేందర్, తోటకూర గోపి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు. యువతను యువశక్తిగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తోంది: భాగం హేమంతరావు



**వైరా, మహా:** సిపిఐ సీనియర్ నాయకుడు దివంగత కామ్రేడ్ శ్రీనివాసరెడ్డి 30వ వర్ధంతి సందర్భంగా వైరా మండల కేంద్రంలో ఆయన స్మారక స్థూపాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ కమిటీ సభ్యుడు భాగం హేమంతరావు, జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ పాల్గొన్నారు. వర్ధంతి సందర్భంగా నిర్వహించిన మహాసభలో భాగంగా మాట్లాడిన భాగం హేమంతరావు, కేంద్రంలో ఉన్న బిజెపి మోడీ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని, కులమతాలను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నదని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టి కార్మికులకు, రైతులకు నష్టం కలిగించిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వైరా మండల సిపిఐ కమిటీని తిరిగి ఎన్నుకున్నారు. యామాల గోపాలరావు మండల కార్యదర్శిగా, కొండను సహాయ కార్యదర్శిగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏనుగు వెంకటేశ్వరరావు, పలువురు మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బుల్లెట్ బండిపై ఆధ్యాత్మిక యాత్ర





**సత్తుపల్లి, మహా:** భారత దేశంలోని ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రాలను బుల్లెట్ బండిపై చుట్టి రావాలన్నది ఆ యువకుని చిరకాల తపన ఇటీవలే పూర్తి చేసుకున్నాడు. సత్తుపల్లి నివాసి, యువ పురోహితుడు ఉప్పల ప్రవీణ్ శాస్త్రి. సత్తుపల్లి పట్టణంలో ద్వారకాపురి కాలనీలో నివాసం ఉంటున్న ఉప్పల ప్రవీణ్ కుమార్ శాస్త్రి చాలాకాలంగా బుల్లెట్ బండిపై భారతదేశంలో పర్యటించి ప్రముఖ పుణ్యక్షేత్రాలను సందర్శించి తన ఆధ్యాత్మిక యాత్రను పూర్తిచేయాలని తపనపడేవారు. ఇందుకు సంబంధించిన సమాచారాన్ని పూర్తిగా ముందుగా సేకరించి, వనరులు సమకూర్చుకొని మిత్రులతో కలిసి వెళ్లేందుకు ఏర్పాట్లు పూర్తిచేసుకున్నారు. చివరి క్షణంలో మిత్రబృందం ఆగినా,తన బంధువు శరత్ కుమార్ వర్మతో కలసి భారతదేశ ఆధ్యాత్మిక యాత్ర ప్రారంభించారు. చెరొక బుల్లెట్ పై హైదరాబాద్ లో ప్రయాణం ప్రారంభించి నెల రోజుల వ్యవధిలో పదివేల కిలోమీటర్ల దూరాన్ని పూర్తిచేసుకుని సత్తుపల్లి చేరుకున్నారు. కార్యక్రమంలో సృజన నిర్వాహకులు రామకృష్ణ, మధుసూదన రాజు, నాగేశ్వరరావులతోపాటు నరసింహారావు, రామిశెట్టి శ్రీనివాసరావు, వీరాస్వామి పాల్గొన్నారు.

# జాతీయ ఆహార భద్రత పథకంలో విత్తనాల పంపిణీ



**సత్తుపల్లి, జూలై 9: మహా:** వర్షాకాలం సమీపించి రైతుకు పంట పొలం సాగుచేసే తరుణం సమీపించడంతో వ్యవసాయానికి అవసరమైన విత్తనాలను సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ రైతులకు స్థానిక శాసన సభ్యురాలు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పంపిణీ చేశారు. బుధవారం ఏర్పాటు చేసిన జాతీయ ఆహార భద్రత కార్యక్రమంలో రైతులకు పెసర, మినుము, పిల్లి పెసర వంటి వ్యవసాయల పొలాలకు సత్తువపించే విత్తనాలను ఎమ్మెల్యే రాగమయి ఉచితంగా రైతులకు పంపిణీ చేశారు. కార్యక్రమం లో సత్తుపల్లి వ్యవసాయ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్,సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, ఏ వో, ఏ.ఈ.ఓ, సత్తుపల్లి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సింగరేణి తహసీల్ధార్ అనంతుల రమేష్



**కారేపల్లి, మహా :** సింగరేణి మండల తహసీల్ధార్ గా అనంతుల రమేష్ నియమితులైనారు. కల్లూరు రెవిన్యూ డివిజనల్ కార్యాలయంలో డీఏవో పని చేస్తున్న రమేష్ సింగరేణి మండలానికి తహసీల్ధార్ గా బదిలీ పై వచ్చారు. బుధవారం సింగరేణి రెవిన్యూ కార్యాలయంలో తహసీల్ధార్ గా బాధ్యతలు చ్ఛేపట్టారు. సింగరేణి తహసీల్ధార్ గా పని చేసిన ఎస్.సంపత్ కుమార్ బదిలీపై మహబుబాబాద్ వెళ్ళారు. ఆయన స్ధానంలో అనంతుల రమేష్ బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా తహసీల్ధార్ రమేష్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారంకు కృషి చేస్తానన్నారు.

# వైరాలో కార్మికుల నిరసన ర్యాలీ

**వైరా, మహా:** వైరా కేంద్రంలో మంగళవారం కార్మిక సంఘాలు దేశవ్యాప్త సమ్మె లో భాగంగా నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో?్నగాముతున్న బీజేపీ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు తాకట్టు పెట్టి కార్మికుల హక్కులను హరిస్తోందని అన్నారు. కార్మిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, కార్పొరేట్ ఆధిపత్యాన్ని అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన ర్యాలీలో సిపిఎం, సిపిఐ, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్, సిఐటియు, ఐఎన్టియుసి, ఏఐటియుసి, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సమ్మె విజయవంతం




ముదిగొండ జూలై 9 మాహా: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక,ఉద్యోగ,ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ కార్మిక సంఘాలు దేశవ్యాప్త సమ్మెకు ఇచ్చిన పిలుపులో భాగంగా పమ్మి, చిరుమర్రి,పెద్దమండవ,బాణాపురం ముదిగొండ లలో బుధవారం సమ్మె విజయవంతమైంది. ఈసందర్భంగా ప్రధాన సెంటర్లో ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నినాదాలుతో నిరసన వ్యక్తం చేశారు.ఈసందర్భంగా సిపిఐ(ఎం) మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం మాట్లాడుతూ కార్మిక హక్కులను హరించే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలన్నారు.కార్మిక సంఘాల లేని భారతదేశాన్ని పెట్టుబడ దారులకు, కార్పొరేట్ శక్తులకు బహుమా నంగా ఇవ్వటమే, కేంద్ర బిజేపీ ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమన్నారు.కార్మిక వర్గం సమరశీల పోరాటాల ద్వారా సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రక్షించుకునేందుకు మరో పోరాటం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు టీఎస్ కళ్యాణ్, సిపిఐ(ఎం) మండల నాయకులు కందిమల్ల తిరుపతి,మంకెన దామోదర్,మందరపు వెంకన్న, రాయల శ్రీనివాసరావు,ఇరుకు నాగేశ్వరరావు, పంద్రకొల రాంబాబు, కొండమీద రఘుపతి, సామినేని రామయ్య, రైతు సంఘం మండల అధ్యక్షకార్యదర్శి కందుల భాస్కరరావు,కోలేటి ఉపేందర్ రావు,వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి వేల్పుల భద్రయ్య,డివైఎఫ్ఐ మండల అధ్యక్షకార్యదర్శి బట్టు రాజు,మెట్టెల సతీష్,సిపిఐ(ఎం) పెద్దమండవ గ్రామశాఖ కార్యదర్శి మాదారపు సత్యనారాయణ,పమ్మి గ్రామ మాజీ సర్పంచ్ కొండమీది సువార్త,ఆశ వర్కర్ల యూనియన్ మండల అధ్యక్షులు బి నాగలక్ష్మి,ఆటో యూనియన్,మధ్యాహ్న భోజనం వర్కర్లు,భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శి నారోజు ఈశ్వరచారి, చెట్టుబోయిన వెంకటేశ్వర్లు గ్రానైట్, గ్రామపంచాయతీ వర్కర్లు,ఆటో డ్రైవర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంఏలో గోల్డ్‌మెడల్ సాధించిన సంధ్య



కారేపల్లి, మహా : కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లికి చెందిన దాసరి సంధ్య కాకతీయ యూనివర్సిటీలో గోల్డ్‌మెడల్ సాధించింది. మంగళవారం జరిగిన కాకతీయ యూనివర్శిటీ స్నాతకోత్సవంలో గవర్నర్ చేతుల మీదిగా అవార్డును అందుకుంది. కాకతీయ యూనివర్శిటీ పరిధిలోని ఖమ్మం ఉమెన్స్ కళాశాలలో ఎంఏ ఎకనామిక్స్ చదువుతున్న సంధ్య ప్రతిభ చూపి గోల్డ్‌మెడల్ సాధించింది. తల్లిదండ్రులది పేద వ్యవసాయ కుటుంబం తండ్రి దాసరి మల్లయ్య%-% మంగమ్మ లకు ముగ్గురు పిల్లలు పెద్దకుమార్తె దాసరి అనూష ఎంబీఏ చేయగా రెండో కూతురు దాసరి సంధ్య ఎంఏ ఎకనామిక్స్ గోల్ట్‌మెడల్ సాధించింది. కుమారుడు దాసరి అరవింద్ బిటెక్ చదువుతున్నాడు. తల్లిదండ్రులు వ్యవసాయం చేస్తూ పిల్లలను ఉన్నతి చదువులు చదివిస్తుండటం వారు కూడా తల్లిదండ్రుల ఆశలను వమ్ముచేయకుండా ప్రతిభ చూపుతుండటం అభినందనీయం. సంధ్య చదువు ఉసిరికాయలపల్లి, ఇల్లందు ప్రాంతంలో సాగింది. తన తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చటమే తన లక్ష్యమని సంధ్య తెల్పింది. దాసరి మల్లయ్య సీపీఐ(ఎం) కమిటీ సభ్యులు, గొర్రెల మేకల పెంపకందారుల సంఘం మండల కార్యదర్శిగా పని చేస్తున్నారు. గోల్డ్‌మెడల్ సాధించిన సంధ్యను గ్రామస్తులతో పాటు సీపీఐ(ఎం) నాయకులు కొండబోయిన నాగేశ్వం రావు, కే,నరేంద్ర రామారావు, తలారి దేవప్రకాశ్,పండగ కొండయ్యలు అభినందించారు.

## కారేపల్లిలో కార్మికుల ర్యాలీ




కారేపల్లి, మహా : కార్మిక చట్టాల రద్దు, పని గంటల పెంపుపై కార్మికులు కన్నెర చేశారు. బుధవారం దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా కారేపల్లిలో వివిధ రంగాల కార్మికులు ఐక్యంగా ర్యాలీ నిర్వహించారు. సమ్మెతో మండలంలో విజయవంతమైంది. బ్యాంకులు మూతపడ్డాయి. హామాలీ, ఆటో యూనియన్ సమ్మెలో పాల్గనటంతో వ్యాపార సంస్థలలో లావాదేవీలు నిలిచిపోయాయి. కారేపల్లి బస్టాండ్ సెంటర్ నుండి తహసీల్ధార్ కార్యాయలం వరకు కార్మికులు ప్రదర్శన చేసి మండల కార్యాలయాల ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా నుద్దేశించి సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలు అవలంభిస్తుందన్నారు. దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె ప్రభుత్వానికి కనువిప్పుకావాలన్నారు. ఈకార్యక్రమంలో సీఐటీయు నాయకులు కే.నరేంద్ర, కోలోత్ రవి, శనగ రాంబాబు, చిత్తులూరి వీరయ్య, ఎస్‌కె. హుస్సెన్, ఎస్.నాగేశ్వరరావు, ఎస్.నాగమణి, జంగ కళ్యాణి, బోళ్ల కొమరయ్య, ఐద్వా మండల కార్యదర్శి కొండబోయిన ఉమావతి, రైతు సంఘం నాయకులు వజ్జా రామారావు తదితరులు పాల్గొన్నారు.

## జూలై 11న జాబ్ మేళా

ఖమ్మం,మహా: జిల్లాలోని డిగ్రీ అర్హత గల నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగం రిలయన్స్ నిప్పాన్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలో రిలేషన్షిప్ మేనేజర్ ఉద్యోగాలు కల్పించుటకు జూలై 11న శుక్రవారం ఉదయం 10.00 గంటలకు మోడల్ కెరీర్ సెంటర్ (ప్రభుత్వ ఐటిఐ., టేకులపల్లి) ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన వారికి వేతనం 20 వేల నుండి 50 వేల వరకు ఉంటుందని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఖాళీగా ఉన్న మొత్తం 25 ఉద్యోగాల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు హాజరు కావాలని జిల్లా ఉపాధి అధికారిణి పేర్కొన్నారు.

## సినిమాటోగ్రఫీ రంగంలో స్వల్ప కాలిక నైపుణ్య కోర్సులు

ఖమ్మం, మహా: సినిమాటోగ్రఫీ రంగంలో స్వల్ప కాలిక నైపుణ్య కోర్సులు అందిస్తున్నామని ఆసక్తి గల వారు దరఖాస్తు చేసుకోవాలని న్యాక్ ( నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ ) అసిస్టెంట్ డైరెక్టర్ కె. వెంకట రాజు బుధవారం కోరారు. రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రివర్యుల ఆదేశాల మేరకు న్యాక్ (నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ ) ఆధ్వర్యంలో శశి ప్రీతం అకాడమీ ఆఫ్ సినిమా అండ్ ఎంటర్టైన్మెంట్ (స్పేస్) సౌజన్యంతో 12 వారాల పాటు సినిమాటోగ్రఫీ, వీడియో ఎడిటింగ్, సౌండ్ రికార్డింగ్, డబ్బింగ్ అండ్ వాయిస్ ఓవర్ స్కిల్, యాంకరింగ్ అండ్ ఈయంసిఈఈ., డిజిటల్ డిజైన్ అండ్ సోషల్ మీడియా మేనేజ్మెంట్, మ్యూజిక్ ప్రొడక్షన్, ప్రొఫెషనల్ సింగింగ్, ప్రొడక్షన్ మేనేజ్మెంట్, అకౌస్టిక్ డిజైన్ వంటి కోర్సులలో నైపుణ్య శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. ప్రతి కోర్సుకు 35 వేల రూపాయల ఫీజు ఉంటుందని, కాంబో ఆఫర్ పై డిస్కౌంట్ లభిస్తుందని, హైదరాబాద్ కొండాపూర్ లోని న్యాక్ అకాడమీలో శిక్షణ ఉంటుందని అన్నారు. ఖమ్మం ఐటిఐలో ఈ కోర్సుల పట్ల అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించామని అన్నారు.



## బిఆర్టియు ఆధ్వర్యంలో నిరసన

ముదిగొండ జూలై 9 మహా: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ బుధవారం జరిగిన దేశవ్యాప్త సమ్మెకు మద్దతుగా బిఆర్ఎస్ పార్టీ అనుబంధం బిఆర్టి యు ఆధ్వర్యంలో ఆశ వర్కర్లు ముదిగొండలో నిరసన వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు బంక మల్లయ్య ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## గోకినేపల్లిలో ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన

ముదిగొండ జూలై 9 మహా: మండలపరిధిలో గోకినేపల్లి గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారురాలు తోటమల్ల నాగమ్మ ఇందిరమ్మ గృహ నిర్మాణానికి ఎంపీడిఓ బండి భాస్కరరావు బుధవారం లాంఛనీయంగా శంకుస్థాపన చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్మాణం చేసుకోవాలన్నారు.ఈకార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ జిల్లా ఉప కార్యనిర్వహణ అధికారి సాయిరాంరెడ్డి,ఎంపీఓ వాల్మీకి కిషోర్,పంచాయతీ కార్యదర్శి మేకల పావని, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొమ్మినేని రమేష్ బాబు,గ్రామ మాజీ సర్పంచ్ గుగులోతు క్రాంతి బాబునాయక్,కాంగ్రెస్ పార్టీ మహిళా సంఘం మండల అధ్యక్షురాలు గుడిపూడి ఝాన్సీ, మేడేపల్లి సొసైటీ చైర్మన్ సామినేని వెంకటేశ్వరరావు,నాయకులు కందిమల్ల వీరబాబు బాబు పాల్గొన్నారు.



# దేశవ్యాప్తంగా ఉద్యమ జ్వాల

## నలుగురు కార్మిక కోడ్లకు వ్యతిరేకంగా ఖమ్మం నుంచే ప్రతిధ్వని



**ఖమ్మం సిటీ, మహా:** దేశంలో కార్మిక హక్కుల ఉల్లంఘనపై దేశవ్యాప్తంగా ఉద్యమ బాహుళ్యంగా ఊపందుకుంది. కేంద్ర ప్రభుత్వం తీసుకురావాలని ప్రయత్నిస్తున్న నాలుగు కార్మిక కోడ్లను నిరసిస్తూ మంగళవారం ఖమ్మం నగరంలో కార్మిక సంఘాలు, రైతు సంఘాలు, ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు, ఉద్యోగ సంఘాలు, జర్నలిస్టు సంఘాలు కలిసి భారీ ర్యాలీ నిర్వహించాయి. పెవిలియన్ గ్రౌండ్ నుంచి జెడ్పీ సెంటర్ వరకు సాగిన ర్యాలీలో వేలాదిమంది కార్మికులు, సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. కార్మికుల ప్రాథమిక హక్కులను కాళ్ల కింద తొక్కేలా ఉన్న ఈ కోడ్లను వ్యతిరేకిస్తూ తాము చేపట్టిన సమ్మె దేశ చరిత్రలో మరిచిపోలేని ఉద్యమంగా నిలుస్తుందని నాయకులు స్పష్టం చేశారు. సమ్మెకు ప్రధాన రాజకీయ పార్టీలు మద్దతుగా నిలిచాయి. సీపీఐ, సీపీఎం, మాస్ లైన్, న్యూడెమోక్రసీ, కాంగ్రెస్ పార్టీలు ఉద్యమానికి బలమైన అండగా నిలిచాయి. సీపీఐ (ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ కార్మికులు ఇక హక్కులు కోల్పోతున్నారు. కాలానికి తగిన జీతాలు లేకుండా పనిలో బతకాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి భాగం హేమంతరావు మాట్లాడుతూ ప్రధాని మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇది 22వ కార్మిక సమ్మె అని గుర్తుచేశారు. ఉద్యోగ భద్రతను తొలగించేందుకు, కార్మిక సంఘాలను బలహీనపరచేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని విమర్శించారు. ఒక ఉద్యోగి పర్మినెంట్ అయితే, రిటైర్ అయ్యాక పింఛన్, మరణించాక పరిహారం వంటి హక్కులు ఉండేవి. కానీ ఇప్పుడు అన్నీ తీసివేయబడ్డాయి. దీనిపై పోరాడకపోతే భవిష్యత్తులో యువత పని చేసే హక్కును కూడా కోల్పోతారని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొత్త సీతారాములు మాట్లాడుతూ సమ్మె చేయడం మన రాజ్యాంగహక్కు అని అన్నారు. కానీ కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా కార్మిక హక్కులను తొలగిస్తూ నిరంకుశ నిర్ణయాలు తీసుకుంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో జీతాలు తక్కువగా ఉన్నా, పని పరిస్థితులు అనుకూలంగా లేకపోయినా, సంఘాల ఆధ్వర్యంలో పోరాడే అవకాశముండేదని, కానీ ఇప్పుడు ఆ అవకాశాలకే ముప్పు ఏర్పడిందని అన్నారు. ఇది కేవలం కార్మికుల పోరాటం కాదు... దేశంలోని రైతులకు కనీస మద్దతు ధర లభించాలన్న డిమాండ్‌కి మద్దతుగా కూడా ఈ ఉద్యమం సాగుతోందన్నారు. రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్ రావు మాట్లాడుతూ రైతులకు కనీస గౌరవం లభించకపోతే దేశ ఆర్థిక వ్యవస్థ కూలిపోతుందని హెచ్చరించారు. అమెరికాలో ఒక్కో రైతుకు సంవత్సరానికి రూ. 60 వేలు సబ్సిడీ ఇస్తే, భారత్‌లో రూ. 2 వేలు మాత్రమే ఇవ్వడం దారుణమన్నారు. వ్యవసాయ రంగాన్ని కూడా కార్పొరేట్ సంస్థలకు అప్పగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు. ఇది తక్షణం అడ్డుకోకపోతే భవిష్యత్ తరాలకు బాధలు తప్పవని అన్నారు.

## మహిళా శక్తి సంబరాలు



**ముదిగొండ జూలై 9 మహా:** మండలంలోని సువర్ణాపురం గ్రామంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలను బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఏపీఎం వి కల్పన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నుండి మంజూరైన మహిళా శక్తి యూనిట్లతోపాటు,పొదుపులో పొందిన రుణాలను ప్రతి మహిళ సద్వినియోగం చేసుకొని అభివృద్ధి కావాలన్నారు.మండలంలోని అన్ని గ్రామాల్లో మహిళా శక్తి సంబరాలు నిర్వహించినట్లు ఆమె పేర్కొన్నారు.అనంతరం గ్రామ సమాఖ్య సభ్యులను ఘనంగా సన్మానించారు, ఈకార్యక్రమంలో గ్రామదీపిక చెరుకూరి ఉమ, సీసీలు,గ్రామ సమాఖ్య సభ్యులు,పలువురు డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## గురు పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపిన నామ



**ఖమ్మం సిటీ, మహా:** బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు గురు పౌర్ణమి సందర్భంగా ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. తల్లిదండ్రుల తర్వాత గురువు స్థానమే అత్యున్నతమని, మనకు బుద్ధి, జ్ఞానం ఇచ్చే వారు గురువులేనని పేర్కొన్నారు. భారతీయ సంస్కృతిలో గురువు పాత్ర ఎంతో గొప్పదన్నారు. బాల్యంలో మన లక్ష్యాన్ని ఏర్పరచడంలో, జీవన మార్గాన్ని చూపడంలో గురువు పాత్ర అమోఘమైనదని గుర్తుచేశారు. మంచి పౌరులుగా ఎదిగేందుకు, నైతిక విలువలు అలవాటుకు గురువులు మార్గదర్శకులవుతారని తెలిపారు. విద్యార్థులు తమ గురువుల పట్ల గౌరవంతో ఉండాలని, వారి మార్గదర్శకత్వాన్ని పాటించాలన్నారు. గురుపౌర్ణమి రోజున ప్రతి ఒక్కరూ తమకు జ్ఞానం ఇచ్చిన ఉపాధ్యాయులను స్మరించుకోవాలని, వారికి కృతజ్ఞతలు తెలపాలని అన్నారు. ప్రస్తుత కాలంలో మారుతున్న సాంకేతిక పరిజ్ఞానంతో పాటు నైతిక బోధన అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. వారిని గౌరవించడమే మన సంస్కృతికి నిదర్శనమన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధ్యాయ సంక్షేమం పట్ల మరింత శ్రద్ధ చూపాలని సూచించారు. ఈ గురు పౌర్ణమి రోజున మనకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను స్మరించుకోవాలని, వారి ఆశీర్వాదాలతోనే విజయ మార్గంలో ముందుకు సాగాలని నామ ఆకాంక్షించారు.

## బిల్డర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి



**ఖమ్మం సిటీ, మహా:** ఖమ్మం బిల్డర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా పొంగులేటి శ్రీనివాస రెడ్డి యూత్ (పీఎస్ఆర్ యూత్) నాయకుడు తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి (రాజా) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రెండు రోజుల క్రితం జరిగిన కమిటీ సమావేశం లో నూతన అధ్యక్ష, కార్యదర్శులతో పాటు ఉపాధ్యక్షులు, ఇతర కార్యవర్గ సభ్యుల ఎంపిక ప్రక్రియ జరిగింది. ఈ సందర్భంగా పొంగులేటి అనంగు అనుచరుడు తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డిని ఉపాధ్యక్షుడిగా కమిటీ సభ్యులు ఎన్నుకున్నారు. తాను దైవంగా భావించే మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి (శీనన్న) ఆశీస్సులు, క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి సహకరంతోనే ఈ పదవి తనను వరించినట్లు రాజశేఖర్ రెడ్డి తెలిపారు. సహకరించిన కమిటీ సభ్యులకు ధన్యవాదలు తెలిపారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో పాల్గొన్న ఆటో డ్రైవర్లు



**ఖమ్మం సిటీ, మహా:** జాతీయ కార్మిక సంఘాలు , స్వతంత్ర ఫెడరేషన్ లు , రాష్ట్ర వ్యాపిత కార్మిక సంఘాలు జూలై 09 జాతీయ సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందని అందరికి తెలిసిన విషయమే . ఈ సమ్మెలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు . 10 సంవత్సరాలు జైలు శిక్ష , ఏడు లక్షల జరిమానా ట్రాన్స్ పోర్ట్ డ్రైవర్లకు కఠినంగా శిక్ష విధించే భారత న్యాయ సంహిత సెక్షన్ 106(1)(2) ని రద్దు చేయాలి . అలాగే టూవీలర్ ద్వారా నడుస్తున్న రాపిడో ఓలా ఉబర్ లాంటి సంస్థలను రద్దు చేసి ఆటో డ్రైవర్లకు న్యాయం చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి పార్లమెంట్ అధ్యక్షులు పాల్వంచ కృష్ణ , సీఐటీయూ (ఏ ఐ ఆర్ టి డబ్ల్యూ ఎఫ్ ) ప్రధాన కార్యదర్శి జిల్లా ఉపేందర్ , రాందాస్ , ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జాకీర్ బాయ్ , పేరబోయిన మోహన్ రావు , రావుల శ్రీను , బి ఆర్ టి యు జిల్లా నాయకులు ఎస్ కే సత్తార్ , టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు శ్రీను , నాయకులు లక్ష్మీనారాయణ , టి యు సి ఐ జిల్లా నాయకులు ఘరు రవీందర్ పాల్గొన్నారు.

## భాగ్యనగర్ తండా ఎంపీటీసీ స్థానాన్ని విభజించండి



**కారేపల్లి, మహా:** మండల పరిధిలోని భాగ్యనగర్ తండా ఎంపీటీసీ స్థానం పరిధి ఎక్కువగా ఉన్నందున ఓట్లు సుమారు 7000 పైచిలుకు ఉన్నందున, ఎంపిటి సి స్తానని 1,2, లుగా విభజించాలని కోరుతూ గ్రామ ప్రజలు ఎంపీడీవో సింగరేణి గారికి దరఖాస్తు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి రామచందర్, వాంకుడోత్ గాంధీ, రాంబాబు తదితరులు పాల్గొన్నారు

# జిల్లాలో ఏఐసిసి కార్యదర్శి వంశీచంద్ రెడ్డి పర్యటన

**ఖమ్మం సిటీ, మహా:** 10 వ తేదీ నుండి 12వ తేదీ వరకు ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి  చల్లా వంశీచందర్ రెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నట్టు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ కాంగ్రెస్ కమిటీ నుండి ఖమ్మం జిల్లా ఇన్చార్జిగా నియమితులైన సందర్భంగా జిల్లాకు రానున్నట్లు తెలిపారు. ఆయన పర్యటనలో భాగంగా సంస్థాగత ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికలు ప్రధాన ఎజెండా గా సమావేశాలు ఉంటాయని తెలిపారు. 10 వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం, 2 గంటలకు పార్టీ ముఖ్యులతో సమావేశం, 3 గంటల నుండి అందుబాటులో ఉన్న నియోజకవర్గ ఇన్చార్జిలు, ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించడం జరుగుతుంది అని పేర్కొన్నారు. అందుకు అనుగుణంగా పార్టీ శ్రేణులు ప్రణాళికలను సిద్ధం చేసుకొని వంశీచంద్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# సార్వత్రిక సమ్మెలో పాల్గొన్న మధిర డిపో ఆర్టీసీ కార్మికులు



**మధిర, మహా:** కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక చట్టాలను నిరసిస్తూ ఈరోజు దేశవ్యాప్తంగా అన్ని రంగాల కార్మికులు సార్వత్రిక సమ్మెలో పాల్గొనడం జరిగింది. అందులో భాగంగా మధిర డిపో ఆర్టీసీ కార్మికులు తమ విధులను బహిష్కరించి సార్వత్రిక సమ్మెలో స్వచ్ఛందంగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా కార్మిక సంఘ నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని కార్మికులకు ప్రయోజనమయ్యే చట్టాలను చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో  మధిర పట్టణ కార్యదర్శి బెజవాడ రవిబాబు , ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి తిమ్మినేని రామారావులి మధిర డిపో  జేఏసీ నాయకులు అరుణకుమారి,పద్మావతి, రామచంద్రా రావు, గోపాల కృష్ణ, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, నాగుల్ మీరా,కాలేశా, లేలిన్, శ్రీనివాసరావు, కొండయ్య, హనుమంతరావు, ప్రసాద్, సత్యనారాయణ, హరికృష్ణ ,దేవదానం,నాగరాజు, కృష్ణ, వెంకన్న, నాగమల్లేశ్వరి,సరస్వతి, రాధిక, రాణి,శివమ్మ,,సుజాత నసీమా, అనిత, తదితరులు పాల్గొన్నారు.

## మధిరలో భారీ ర్యాలీ



**మధిర, మహా:** భారతదేశవ్యాప్తంగా జరిగిన జాతీయ సమ్మె కు మద్దతుగా మధిర పట్టణంలో స్థానిక వ్యవసాయ మార్కెట్ నుండి అంబేద్కర్ సెంటర్ మీదుగా తెలంగాణ తల్లి విగ్రహం వరకు కార్మికులు రైతులు వ్యవసాయ కూలీలు ఆశ వర్కర్లు అంగన్వాడీలు మధ్యాహ్న భోజన వర్కర్లు ఆటో వర్కర్లు మున్సిపల్ వర్కర్లు ఎలక్ట్రికల్ వర్కర్లు వివిధ రంగాలకు చెందిన కార్మికులు కార్మిక సంఘ నాయకులు కాంగ్రెస్ సిపిఎం టిడిపి సీపీఐ పార్టీల నాయకులు పెద్ద సంఖ్యలో భారీ ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన సభలో సిఐటియు జిల్లా నాయకులు శీలం నరసింహారావు అధ్యక్షతన జరిగిన సభలో సిపిఎం పార్టీ మధిర డివిజన్ కార్యదర్శి  మడుపల్లి గోపాలరావు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ టిడిపి పట్టణ అధ్యక్షులు మల్లాది హనుమంతరావు సిపిఐ మధిర పట్టణ కార్యదర్శి జిల్లా నాయకులు బెజవాడ రవిబాబు ప్రసంగించారు.  రైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేయాలని కనీస మద్దతు ధర చట్టాన్ని తీసుకొని రావాలని పంటలకు ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రవేశపెట్టాలని రైతాంగాన్ని ఆదుకోవాలని పంటలకు సరిపడా ఫెర్టిలైజర్స్ సప్లై చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మధిర  మండల పట్టణ కార్యదర్శిలు మంద సైదులు పడకంటి మురళి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కర్నాటి రామారావు నిడమనూరు వంశీ టీడీపీ మండలంలో అధ్యక్షులు మార్నీడు పుల్లారావు కోనేరు రాణి సిపిఐ మండల కార్యదర్శి ఓట్ల కొండలరావు చెరుకూరి వెంకటేశ్వరరావు మరియు వివిధ రకాల ప్రజా సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలి



**తల్లాడ, 9, జులై( మహా ):** కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని సుప్రీంకోర్టు తీర్పు కనుగుణంగా కనీస వేతనం 26,000 ఇవ్వాలని బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడలు రద్దు చేయాలని కార్మిక కర్షిక ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న బిజెపి ప్రభుత్వం మొండి వైఖరి నశించాలని తదితర డిమాండ్స్ తో కార్మిక సంఘాల ఐక్య కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్త సార్వత్రిక, సమ్మెలో భాగంగా.బుధవారం తల్లాడ పట్టణంలో మహా కార్మిక ప్రదర్శన నిర్వహించి నారు. అనంతరం బస్టాండ్ దగ్గర సి,పి,ఎం.మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వర రావు, అధ్యక్షతన,జరిగిన సభలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ టి, యు, సి, ఐ. ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి, డి శ్రీనివాసరావు, సి,పి,ఐ.జిల్లా కమిటీ సభ్యులు మద్దోజ్ శ్రావణ్ కుమార్ . మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కనీస వేతనాలు నెల 26,000 ఇవ్వాలని డిమాండ్ చేస్తూ అదే విధంగా మోడీ ప్రభుత్వం నేషనల్ ఫ్లోర్ మినిమం, వేసును రోజుకు 178 రూపాలుగా నిర్ణయించి కార్మిక ద్రోహానికి పాల్పడింది. ఈ లేబర్ కోళ్లలో కనీస వేతన నిర్ధారణ బోనస్ ఫార్ములా ఓవర్ టైం అలవెన్స్ ఇన్స్టిట్యూట్ వంటివి నీరుగార్చబడ్డాయి,కట్టు బానిసలుగా తయారు చేసేటటువంటి నాలుగు లేబర్ కోడ్స్ లు రద్దు చేయాలని, కనీస పెన్షన్ 9000 రూపాయలు అమలు చేయాలని సామాజిక భద్రత కోడు అమలు వల్ల ఉద్యోగులు పొందే, ఈ,పీ,ఎఫ్. కంట్రిబ్యూషన్ 12 నుండి 10 శాతానికి తగ్గిపోతుంది ఈ కోడు అమలయితే భవిష్యత్తులో ఈపీఎఫ్ సౌకర్యం తొలగించడమే కేంద్ర ప్రభుత్వ పథకాలను అమలు చేసే గ్రామపంచాయతీ వర్కర్స్, స్కీం వర్కర్స్ అంగన్వాడి ఆశ మధ్యాహ్నం భోజనం లేబర్ డిపార్ట్మెంట్ స్వయంగా నిర్వహిస్తున్న నేషనల్ చైల్డ్ లేబర్ ప్రాజెక్టులో పని చేస్తున్న టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బందికి ఈపీఎఫ్ ఈఎస్ఐలు ఈ కోడ్ అనుమతించకపోవడం చాలా అన్యాయం యాజమాన్యాల ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీల ప్రయోజనాల కోసమే ఈఎస్ఐ ను బలహీనపరుస్తున్నాయి. ఇలాంటి కోడును వెంటనే  రద్దు చేయాలని, రైతు రుణాలు మాఫీ చేసి కనీస పంటల మద్దతు ధర చట్టాన్ని అమలు చేయాలని, తదితర సమస్యల పరిష్కారానికి కార్మిక వర్గం పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వర రావు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ లాల్మియా సిపిఐ మండల కార్యదర్శి ఓర్సు రమేష్ నాయకులు నల్లమోతు మోహన్ రావు పులి కృష్ణయ్య కళ్యాణ వెంకటేశ్వర్లు సత్తెనపల్లి నరేష్ ఆదూరి జీవరత్నం చల్లా నాగేశ్వరరావు పులి వెంకట నరసయ్య (సిపిఎం) సిహెచ్ నరేష్ సిహెచ్ రాఘవ వెంకటేశ్వర్లు డి రమణ రాఘవ పిచ్చయ్య నాగేశ్వరరావు వెంకటేష్ (టి యు సి ఐ) నల్లమోతు నరసరావు లక్ష్మి పద్మ ఎంకమ్మ (సిపిఐ) ఆశ వర్కర్ల యూనియన్ అధ్యక్షురాలు తాళరాణి గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు సంఘసాని హరి వేలాద్రిహమాలీ సంఘం నాయకులు గుడిపల్లి కృష్ణయ్య ప్రసాద్ రామారావు నారాయణ తదితరులుపాల్గొన్నారు

# కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గా గోవిందరావు



**నేలకొండపల్లి, జులై 9 మహా:** మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా కొడాలి గోవిందరావు ను అదిష్టానం నియమించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తుంది. మండలం లోని బోదులబండ గ్రామానికి చెందిన కొడాలి గోవిందరావు రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి ప్రధాన అనుచరుడుగా ఉంటున్నారు. గతంలో ఓ టీవీలో జర్నలిస్టుగా ఉద్యోగం చేస్తున్న సమయంలో మంత్రి శ్రీనివాసరెడ్డి రాజకీయ ఆరంగ్రేటం సమయంలో తనకున్న ఉద్యోగం ను వదిలేసి... పొంగులేటి వెంట నడిచారు. బీఆర్ఎస్ నుంచి మంత్రిలి శ్రీనివాసరెడ్డి బయటకు రాగానే.. ఆయన తో పాటు పార్టీ మారారు. జిల్లా వ్యాప్తంగా జరిగిన పొంగులేటి ఆత్మీయ సమ్మేళనాలు విజయవంతం చేసేందుకు తన వంతుగా కృషి చేశారు. రాజకీయ వివాదరహితుడుగా, అన్ని వర్గాల వారిని కలుపుకుని ముందుకు సాగే వ్యక్తి గా పేరొందిన గోవిందరావు మండల ప్రెసిడెంట్ ఎంపిక అధికార లాంచనమే అని తెలుస్తుంది. నేలకొండపల్లి మండలం లోని దాదాపు 15 ఏళ్ల గా కాంగ్రెస్ అధ్యక్షుడు పదవి ఖాళీగా ఉంది. కాగా తాజాగా పీసీసీ సూచనల మేరకు మండల కాంగ్రెస్ అధ్యక్ష పదవి ని భర్తీ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో గోవిందరావు మండల కాంగ్రెస్ అధ్యక్ష పదవీ తనకు ఇవ్వాలని పీసీసీ, డీసీసీ ని కలిసి వివరించారు. మంత్రి శ్రీనివాసరెడ్డి కి ప్రధాన అనుచరుడు పార్టీ నిబద్ధత తో పని చేయటంతో ఆయన కమిటిమెంట్ ను అదిష్టానం గుర్తించినట్లు సమాచారం. ఈ మేరకు నేలకొండపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్ష పదవి ని గోవిందరావు కు కట్టబెట్టుందుకు దాదాపు ఖరారైన్నట్లు తెలుస్తుంది. ఈ సమాచారం మండలంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో సంతోషం ను వ్యక్తం చేస్తున్నారు. మరి కొద్ది రోజులలో నేలకొండపల్లి మండల కాంగ్రెస్ కమిటి అధ్యక్షుడు గా గోవిందరావు ను ప్రకటించనున్నట్లు సమాచారం.

మహా పత్రిక

# ఈఓపై దాడి బాధాకరం

## విచారణ చేపట్టి నివేదిక సమర్పించండి..

## కలెక్టర్‌ని ఆదేశించిన మంత్రి తుమ్మల



**మహా భద్రాచలం:** రామాలయం ఈ ఓ రమాదేవి పై ఆక్రమణదారులు చేసిన దాడిని మంత్రి తుమ్మల తీవ్రంగా ఖండించారు. ఈ ఓ కు ఆయన ఫోన్ చేసి పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆలయ భూములు విషయంలో ఆంధ్ర, తెలంగాణా ప్రభుత్వాలతో చర్చించి భూములను స్వాదీనం చేసుకునేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. మంగళవారం జరిగిన ఘటన పై విచారణ జరిపి వెంటనే నివేదిక సమర్పించాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ ను మంత్రి ఆదేశించారు. ఆక్రమణలు ఆపడానికి వెళ్లిన అధికారులపై దాడికి పాల్పడటం భాదాకారం అని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. రామాలయం ఈ ఓ పై జరిగిన దాడిని బీజేపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్ రెడ్డి ఖండించారు. భూములు రక్షణకు కృషి చేస్తున్న అధికారులపై దాడులకు పాల్పడటం, బెదిరించిందాన్ని తీవ్రంగా పరిగనిస్తున్నామని అన్నారు. రెండు రాష్ట్ర ప్రభుత్వాలు ఈ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు.

## ఎంపీ వద్దిరాజు ఎమ్మెల్యే రేగా కాంతారావుకు పరామర్శ

**ఖమ్మం, మహా:** మాతృమూర్తిని కోల్పోయిన మాజీ ఎమ్మెల్యే, ప్రభుత్వ మాజీ విప్ రేగా కాంతారావును తెలంగాణ తొలి ముఖ్యమంత్రి,బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రలు పరామర్శించారు.కాంతారావు తల్లి లక్ష్మీనర్సమ్మ బుధవారం తెల్లవారుజామున మృతి చెందారు.సమాచారం తెలిసిన వెంటనే ఎంపీ రవిచంద్ర హైదరాబాద్ నుంచి హుటాహుటిన బయలుదేరి కాంతారావు స్వగ్రామం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం చేరుకుని ఆయన్ను పరామర్శించారు.అలాగే, ఎంపీ రవిచంద్ర బీఆర్ఎస్ అధ్యక్షులు కేసీఆర్ కు ఫోన్ చేసి కాంతారావుతో మాట్లాడించారు,లక్ష్మీనర్సమ్మ మృతి పట్ల కేసీఆర్ తీవ్ర విచారం వ్యక్తంచేశారు, సంతాపం వెలిబుచ్చారు.మనోస్థైర్యంతో ఉండాలని కాంతారావును కేసీఆర్ ఓదార్చారు,ఆయనతో పాటు కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కేసీఆర్, రవిచంద్రలు ఆకాంక్షించారు.



## ఖమ్మంలో రైతు సంఘం ఆధ్వర్యంలో ట్రాక్టర్ ర్యాలీ

**ఖమ్మం సిటీ, మహా:** సార్వత్రిక సమ్మెను పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం (సిపిఐ అనుబంధం) – ఆధ్వర్యంలో ఖమ్మంలో భారీ ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. సిపిఐ కార్యాలయం వద్ద ప్రారంభమైన ర్యాలీ బస్ డిపో రోడ్డు, పెవిలియన్ మైదానం నుంచి మయూరి సెంటర్, జెడ్పి సెంటర్, ఇల్లందు క్రాస్ రోడ్డు, శ్రీశ్రీ సెంటర్ మీదుగా బైపాస్ రోడ్డులో తిరిగి సిపిఐ కార్యాలయానికి చేరుకున్నాయి. ఈ సందర్భంగా రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి కొండపర్తి గోవిందరావు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం రైతుల పట్ల కక్షసాధింపు ధోరణిని అవలంభిస్తుందన్నారు. వ్యవసాయ రంగాన్ని కార్పోరేటీకరించేందుకు బిజెపి ప్రయత్నిస్తుందని అందుకే రాష్ట్ర రైతు సంఘం – ఆధ్వర్యంలో రైతాంగ వ్యతిరేక విధానాలపై పోరాడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్, రైతు సంఘం నాయకులు మిడికంటి వెంకటరెడ్డి, ఏపూరి రవీంద్రబాబు, కూచిపూడి రవి, యడ్లపల్లి శంకరయ్య, దొబ్బల వెంగళరావు, మామిళ్ల సుదర్శన్రెడ్డి. యన్నం భాస్కర్, ఏలూరి –భాస్కర్, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, బాగం ప్రసాద్, కొల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతమైన కార్మికుల సమ్మె



**నేలకొండపల్లి, జులై 9 మహా:** కార్మికుల హక్కుల కోసం బుధవారం చేపట్టిన దేశ వ్యాప్త సమ్మె నేలకొండపల్లి మండలం లో విజయవంతమైంది. మండల కేంద్రంలో కార్మిక సంఘాల ప్రతినిధులు రాస్తారాకో నిర్వహించారు. బీఆర్ఎస్ కార్మిక విభాగం జిల్లా నాయకులు కాసాని నాగేశ్వరరావు ఆధ్వర్యంలో స్థానిక వ్యవసాయ మార్కెట్ కార్యాలయం వద్ద సమ్మె ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు....కేంద్రం కార్మికుల హక్కులను కాలరాస్తుందని పేర్కోన్నారు. కేంద్రం తీరు మారకపోతే ప్రత్యక్ష ఆందోళన తప్పదని హెచ్చరించారు. మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## భద్రాధి దేవాలయం ఈవో పై దాడి సరికాదు



**నేలకొండపల్లి, జులై 9 మహా:** భద్రాచలం దేవస్థానం ఈవో పై దాడి చేయటం సరికాదని అర్చకుల సంఘం జిల్లా నాయకులు సౌమిత్రి రమేష్ పేర్కోన్నారు. దాడిని నిరసిస్తూ నేలకొండపల్లి మండల కేంద్రంలో అర్చకులు, సిబ్బంది పలు దేవాలయాల వద్ద నల్లబ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. స్థానిక భక్తరామదాసు ద్యాన మందిరం వద్ద రామదాసు విగ్రహం వద్ద నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...దాడి చేయటం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. దాడి చేసిన వారి పై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో అర్చకులు కొడవటిగంటి శివయ్య, ముడుంబ రామానుజచార్యులు, హరి, సిబ్బంది ‘ కళ్యాణి, పల్లపు శ్రీను, పి.కృష్ణ పాల్గొన్నారు.

## విధులు పట్ల నిర్లక్షం వహించవద్దు పాలేరు ఎన్నికల అధికారి రాజేశ్వరీ




**నేలకొండపల్లి, జూలై 9 మహా :** బూత్ లెవల్ ఆఫీసర్స్ (బీఎల్వే) లు విధుల పట్ల నిర్లక్ష్యం వహించవద్దని పాలేరు నియోజకవర్గ ఎన్నికల అధికారి రాజేశ్వరీ సూచించారు. మండల కేంద్రంలో బీఎలో వ లకు బుధవారం శిక్షణ కార్యక్రమం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు...ఆగస్టు నుంచి దేశా వ్యాప్తంగా జరిగే ఓటరు జాబితా ప్రక్షాళన కోరకు అవగాహన చాలా అవసరం అన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ను విజయవంతం గా పూర్తి చేయాలని సూచించారు. తొలిగింపులు, చేర్పింపులు, సవరణలు పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. బీఎల్ వో లు అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రత్యేక కార్యక్రమం ను మండలం లో ఆదర్శంగా పూర్తి చేయాలని – సూచించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనీస్ పెద్ది జగన్నాధం, శ్రావణ్కుమార్, తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు, మండల రెవిన్యూ ఇన్సెపెక్టర్ లు ఆలస్యం మధుసూధన్రావు, అల్లం రవి, బీఎల్ వో లు తదితరులు పాల్గొన్నారు.

## కూసుమంచిలో మొక్కలు నాటిన బీజేపీ నేతలు



**కూసుమంచి, జులై 9, మహా:** వికసిత్ భారత్ అమృతకాల నరేంద్ర మోదీ 11 సంవత్సరాల సేవ సుపరిపాలన కార్యక్రమంలో భాగంగా బుధవారం బీజేపీ ఆధ్వర్యంలో మొక్కలను నాటారు. కూసుమంచి గ్రామానికి విచ్చేసిన రాష్ట్ర నాయకులు దేవకి వాసుదేవరావు మొక్కలు నాటారు. భవిష్యత్తు తరాల ఆరోగ్యానికి ఆధారమైన మొక్కల పెంపకాన్ని అమ్మ పేరుతో మొక్క నాటారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ గడ్డం వెంకటేశ్వర్లు, బూత్ అధ్యక్షులు ఆడెపు మధు, గంజి ఉదయ్, మండల నాయకులు సోమనపల్లి వెంకన్న, మంద రాజశేఖర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# మానవత్వం చాటుకున్న ఇమ్మడి



**కారేపల్లి, మహా :** కారేపల్లి మండలంలో బాధిత కుటుంబాలను కాంగ్రెస్ నాయకులు బుధవారం పరామర్శించారు. బాజుమల్లాయిగూడెం కాంగ్రెస్ సీనియర్ నాయకులు నున్న కాంతయ్య అనారోగ్యంతో బాధపడుతుండగా ఆయనను కాంగ్రెస్ జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు పరామర్శించి మనోధ్కైర్యం చెప్పారు. ఇటివల మృతి చెందిన మోకాళ్ళ లక్ష్మి సంస్మరణ కార్యక్రమానికి హాజరై లక్ష్మి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. కుటుంబానికి ఆర్ధికసాయం చేశారు. కారేపల్లి లో రాబోతు నర్సయ్య సంస్మరణకార్యక్రమాన్ని కుటుంబ సభ్యులను పరామర్శించారు. పేరేపల్లి లోమృతి చెందిన పళ్ళ రామలక్ష్మి దశదిన కార్యక్రమానికి హాజరై నాయకులు ఆమె చిత్రపాటినికి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమాలలో మాజీ సర్పంచ్‌లు మాలోత్ కిషోర్, కుర్సం సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు మల్లెల నాగేశ్వరరావు, ఎండి యాకుబ్ అలీ, దేగల ఉపేందర్, తోగర శ్రీను, చంద్రగిరి నాగేశ్వరరావు, డీలర్ బాసు, సట్టు వీరభద్రం, సిలివేరి ఆదినారాయణ, రాబోతు నరసింహ, పాలిక తిరపయ్య తదితరులు పాల్గొన్నారు.

# సమస్యను పరిష్కరించండి



**మహా భద్రాచలం:** భద్రాచలం రామాలయం భూములు పరిరక్షించడానికి వెళ్లిన రామాలయం ఉద్యోగులు, ఈ ఓ రమాదేవిపై దాడిని తీవ్రంగా ఖండిస్తూ.. టి ఎన్ జి ఓ ఎస్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా ఏ ఈ ఓ భవాని రామకృష్ణ మాట్లాడుతూ, ఈ ఘటనపై ఆంధ్ర, తెలంగాణా ముఖ్యమంత్రులు నారా చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి స్పందించాలని, సత్వరమే ఈ సమస్యను పరిష్కరించి దేవస్థానం భూములను రామాలయం కు స్వాదీనం చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ఈ ఓ పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం టి ఎన్ జి ఓ ఎస్ అధ్యక్షులు డెక్కా నరసింహారావు, కార్యదర్శి గగ్గురి బాలకృష్ణ, రామాలయం సిబ్బంది, అర్చకులు పాల్గొన్నారు.

# ఇది ఈఓపై దాడి కాదు... భక్తుల విశ్వాసంపై దాడి



**మహా భద్రాచలం:** దేవుడి భూమిని కాపాడే ధైర్యం చేసిన అధికారులపై దాడి జరగడం బాధాకరమని బీజేపీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక రెడ్డి సత్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఇది కేవలం ఓ ఉద్యోగిపై దాడి కాదని,భక్తుల విశ్వాసం పై దాడని అన్నారు.భద్రాచలం ఆలయ గౌరవాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి నైతిక బాధ్యత అని పేర్కొన్నారు. ఈ ఓ పై దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# రామాలయం అధికారులు ముందస్తు సమాచారం ఇవ్వలేదు



**మహా భద్రాచలం:** రామాలయం ఈ ఓ పై జరిగిన దాడి విషయంలో అధికారులు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని అల్లూరు జిల్లా చింతూరు ఏ ఎస్ పీ పంకజ్ కుమార్ మీనా పేర్కొన్నారు. బుధవారం ఎటపాక పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రామాలయం అధికారులు పురుషోత్తమపట్నం లోని నిర్మాణాన్ని ఆపేందుకు వెళ్లే విషయం ఆంధ్ర పోలీసులకు ముందస్తు సమాచారం ఇవ్వలేదని, ఇచ్చి ఉంటే వివాదం జరగకుండా ప్రొటెక్షన్ ఏర్పాటు చేసేవారిమని అన్నారు.ఇది రెండు రాష్ట్రాలకు సంబంధించిన సమస్య కావడంతో ఇకపై రామాలయం అధికారులు ఏవైనా నిర్మాణాలను అడ్డుకోవడానికి పురుషోత్తమపట్నం వెళ్లే ముందు ఆంధ్ర పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. జరిగిన సంఘటనపై వెంటనే భద్రాద్రి ఎస్ పీ, భద్రాచలం ఏఎస్‌పీకి ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. పురుషోత్తమపట్నం గ్రామస్థులు కోర్టు ఆదేశాలను గౌరవించాలని, న్యాయస్థానం తీర్పు ప్రకారం నడుచుకోవాలని సూచించారు.



# ఖమ్మం సర్కిల్‌లో కొత్తగా 18 సబ్‌స్టేషన్లు

## మెరుగైన విద్యుత్ సరఫరాకు బాట

**ఖమ్మం, మహా:** ఖమ్మం సర్కిల్ పరిధిలో నూతనంగా 18 విద్యుత్ సబ్ స్టేషన్లు మంజూరు కావడంతో విద్యుత్ వినియోగదారులకు మరింత మెరుగైన, నాణ్యమైన సేవలు అందనున్నాయి. ప్రస్తుతం ఈ సబ్‌స్టేషన్‌ల నిర్మాణ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని, భవిష్యత్ విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని వేగంగా పూర్తి చేస్తున్నామని సూపరింటెండింగ్ ఇంజనీర్ ఇనుగుర్తి శ్రీనివాసాచారి వెల్లడించారు. వృద్ధిస్తున్న విద్యుత్ డిమాండ్‌ను సమర్థవంతంగా తీర్చేందుకు అవసరమైన అన్ని ప్రాంతాల్లో కొత్త సబ్ స్టేషన్‌లను ప్రతిపాదించినట్లు తెలిపారు. వీటి అమలుతో వినియోగదారులకు ఏ విధంగానూ లోవోల్టేజ్ సమస్యలు ఎదురవకుండా చూడబడుతుందని వివరించారు. ఫలితంగా విద్యుత్ పంపిణీ వ్యవస్థ మరింత పటిష్టంగా, నిరంతరాయంగా మారనుందని పేర్కొన్నారు.

### రైతులకు, వినియోగదారులకు లాభదాయక మార్పులు...

కొత్త సబ్‌స్టేషన్‌లు భౌగోళిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి చేయడం వల్ల పొడవాటి ఫీడర్లపై భారం తగ్గి, ఫీడర్ నష్టాలు గణనీయంగా తగ్గుతాయని ఇంజనీర్ శ్రీనివాసాచారి తెలిపారు. ఇది ఉన్న సబ్ స్టేషన్లపై లోడును తగ్గించడంతో పాటు విద్యుత్ సరఫరాలో స్థిరత్వం తీసుకొస్తుందని వివరించారు. ముఖ్యంగా వ్యవసాయ రంగంలో సాగు సౌకర్యాలకు ఈ మార్పులు ఎంతో అనుకూలంగా పనిచేస్తాయని పేర్కొన్నారు.

### నూతన వ్యవసాయ కనెక్షన్లకు త్వరితగతిన అవకాశం

కొత్త సబ్ స్టేషన్‌ల వల్ల ప్రస్తుత విద్యుత్ వినియోగం మాత్రమే కాదు, భవిష్యత్తులో అనేక కొత్త వ్యవసాయ కనెక్షన్లు, గృహ మరియు వాణిజ్య అవసరాలకు సంబంధించిన డిమాండ్లను కూడా త్వరితగతిన తీర్చే అవకాశం ఏర్పడనుంది. దీని వలన ఖమ్మం జిల్లాలోని వినియోగదారులు ఆర్థికంగా పరిపుష్టి పొందే మార్గాలు సుగమమవుతాయని ఆయన పేర్కొన్నారు.

### ఎస్‌సిఎడిప ద్వారా ఆధునిక సాంకేతికత

ఈ సబ్ స్టేషన్‌ల్లో ఆధునిక సాంకేతికతను ఉపయోగించేందుకు ఇప్పటికే చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ముఖ్యంగా ఎస్ సి ఎ డి ఏ వ్యవస్థను అమలు చేయడం ద్వారా రియల్ టైమ్ ఫీడర్ మానిటరింగ్ నిర్వహించనున్నారు. దీని ద్వారా విద్యుత్ సరఫరా వివరాలను తక్షణమే తెలుసుకోవచ్చు. దీనివల్ల సమస్యలు తలెత్తకముందే అంచనా వేసి పరిష్కరించే అవకాశం కలుగుతుందని వెల్లడించారు.

### మౌలిక వసతుల దిశగా విశిష్ట అడుగు

ఈ ప్రాజెక్టు విద్యుత్ శాఖ మౌలిక వసతుల అభివృద్ధికి ప్రతిరూపంగా నిలుస్తుందని శ్రీనివాసాచారి అభిప్రాయపడ్డారు. ఖమ్మం జిల్లాలో ఈ మార్పులు, విద్యుత్ సేవల పరంగా ఒక పెద్ద మైలురాయిగా గుర్తించబడే అవకాశముందని పేర్కొన్నారు. రైతులకు, వ్యాపారవేత్తలకు, సాధారణ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందేలా ఈ చర్యలు భద్రపరుస్తాయని తెలిపారు.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జూలూరుపాడులో విజయవంతం




**జూలూరుపాడు జూలై 9 (మహా):** జులూరుపాడ్ మండలం, దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె జులూరుపడ్ లో విజయవంతమైందని, అన్ని రంగాల కార్మికులు సమ్మెలో పాల్గొన్నారని, కార్మిక సంఘాల నాయకులు సమ్మె విజయవంతం చేసిన కార్మిక వర్గానికి అభినందనలు తెలిపారు. సమ్మె సందర్భంగా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో, భారీ ర్యాలీ రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు సిపిఎం జిల్లా నాయకులు కొండపల్లి శ్రీధర్ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి బానోద్ ధర్మ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి వల్లోజి రమేష్ మాట్లాడుతూ, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ పరిశ్రమల ప్రైవేటీకరణ ఆపాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని, కనీస పెన్షన్ తొమ్మిది వేల రూపాయలు చెల్లించాలని తదితర డిమాండ్ల సాధన కోసం దేశ వ్యాప్తంగా ఉన్నటువంటి వివిధ కార్మిక సంఘాలు, ఫెడరేషన్లు, అసోసియేషన్ లు జులై 9 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయని, ఈ సమ్మె విజయవంతమైందని, ఈ సమ్మెను చూసైనా కేంద్ర ప్రభుత్వం కళ్లు తెరవాలని కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలు మానుకోవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలు మానుకోకపోతే రైతాంగ పోరాట స్ఫూర్తి తోటి, చికాగో కార్మిక పోరాట స్ఫూర్తి తోటి భవిష్యత్తులో పోరాటాలకు కార్మిక వర్గం సిద్ధం కావాలని అన్నారు. కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ వెంటనే రద్దు చేయాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని, కనీస పెన్షన్ తొమ్మిది వేల రూపాయలు చెల్లించాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎస్ కె నాగుల్ మీరా, ఏఐటీయూసీ నాయకులు గుడిమెట్ల సీతయ్య సిరివెరి నరసింహారావు కంచర్ల రాఘవేంద్రరావు నిమ్మటూరి లచ్చయ్య గార్లపాటి వీరభద్రం శివకృష్ణ సిఐటియు నాయకులు వల్లమల్ల చందర్రావు బోడాభీమిత్ర పూనం ఝాన్సీ సీతామహాలక్ష్మి తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి యాస రోశయ్య , వల మల్ల సామేలు, పొన్నగంటి వెంకటేశ్వర్లు, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కే చాంద్ పాషా పవన్ అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు భూక్య లలిత, విజయ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వ్యాప్త సమ్మె

**టేకులపల్లి - మహా :** టేకులపల్లి మండల కేంద్రంలో. కోయగూడెం ఓపెన్ కాస్ట్ ఓబి కార్మికులు. సింగరేణి అవుట్ సోర్సింగ్ కార్మికులు అంగన్వాడి కార్మికులు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సమ్మెలో పాల్గొన్న నాయకుల. ఇస్ సందర్భంగా మాట్లాడుతూ... కార్మికులకు వ్యతిరేకంగా ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గూగులోత్ రామ్ చందర్. సహాయ కార్యదర్శి అయిత శ్రీరాములు. ఐల నాగార్జున చారి. ఏఐటీయూసీ మండల అధ్యక్షులు ఎజ్జు భాస్కర్. కార్యదర్శి గూగులోత్ శ్రీను. ఏఐవైఎఫ్ జిల్లా జాయింట్ కార్యదర్శి కేరళ పూడి సుందర్ పాల్. మహిళ సంఘం నాయకురాలు జోగా కృష్ణవేణి. అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు రాయల ఇందిరా. ఊకే సంధ్యారాణి. సుగుణ. రవీందర్. లక్ష్మణ్. మధు. సతీష్. సోమ్లా భోజ్య ప్రసాద్ రామారావు నరేష్ నరేందర్ రాంబాబు నాగమణి ఎర్రమ్మ జ్యోతి రమణ బుజ్జి తదితరులు పాల్గొన్నారు




# ఆధార్ మార్పుల కోసం సెంటర్లు ఇవే

**భద్రాద్రి కొత్తగూడెం, జూలై 9 (మహా):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలు ఆధార్ మార్పులు చేసుకునేందుకు వారి సౌకర్యార్థం జిల్లాలో పలుచోట్ల ఆధార్ మార్పు చేర్పుల నమోదు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు అదనపు కలెక్టర్ వేణుగోపాల్ తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రెండు రోజులపాటు నిర్వహించే మెగా ఆధార్ క్యాంపును బుధవారం అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ ప్రారంభించారు. ఆధార్ వివరాల నవీకరణ, చిన్నపిల్లల బయోమెట్రిక్ నమోదు, చిరునామా మార్పులు, మొబైల్ నెంబర్ అనుసంధానం వంటి సేవలు ఒకే చోట అందుబాటులో ఉండటంతో పెద్ద ఎత్తున ప్రజలు మెగా ఆధార్ క్యాంపుకు విచ్చేసి సేవలను సద్వినియోగం చేసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా నలుమూలల నుండి పెద్ద ఎత్తున మెగా ఆధార్ క్యాంపుకు ప్రజలు తరలివచ్చారని, వారికి అనుగుణంగా కావలసిన ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. రాష్ట్రస్థాయి బృంద సభ్యు లు ఆదార్ సమస్యలపై తగిన పరిష్కారాలు చూపించార న్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, వారి సౌకర్యార్థం ప్రతి మండల కేంద్రంలో ఆధార్ క్యాంపును నిర్వహించ నున్నట్లు ఆయన తెలిపారు. పెద్ద ఎత్తున ప్రజ లు ఆధార్ నవీకరణ మరియు సవరణకు వస్తు న్నందువలన పలు మండలాల్లో షెడ్యూల్ వారిగా ఆధార్ క్యాంపులు నిర్వహిం చబోతు న్నట్లు అదనపు కలెక్టర్ వేణుగోపాల్ తెలిపారు.




### కొత్తగూడెం కలెక్టర్ కార్యాలయంలో....

**కొత్తగూడెం కలెక్టర్ కార్యాలయంలో 10, 11 తేదీల్లో కొత్తగూడెం, లక్ష్మీదేవి పల్లి, చుంచు పల్లి, జూలూరుపాడు, చంద్రుగొండ, సుజాత నగర్, పాల్వంచ మండలాలకు చెందిన వారు ఆధార్ మార్పులు చేర్పులు చేసుకోవచ్చని,**

### భద్రాచలం ఆర్డీవో కార్యాలయంలో....

**ఈ నెల 14, 15, 16 తేదీల్లో భద్రాచలం, బూర్గంపాడు, చర్ల, దుమ్ముగూడెం మండలాలకు చెందిన ప్రజలు ఆధార్ మార్పులు చేసుకోవచ్చని,**

### ఇల్లందు మున్సిపల్ కార్యాలయంలో...

**ఈ నెల 14,15, 16 తేదీల్లో ఇల్లందు, టేకులపల్లి, ఆళ్లపల్లి, గుండాల మండలాలకు చెందిన ప్రజలు ఆధార్ మార్పులు చేసుకోవచ్చని**

### దమ్మపేట మండల పరిషత్ కార్యాలయంలో....

**ఈ నెల 15, 16, 17 తేదీల్లో దమ్మపేట, అశ్వరావుపేట, ములకలపల్లి, అన్నపురెడ్డిపల్లి మండలాలకు చెందిన ప్రజలు ఆధార్ మార్పులు చేసుకోవచ్చని**

### మణుగూరు ఎంపీడీవో కార్యాలయంలో....

ఈనెల 15, 16, 17 తేదీల్లో మణుగూరు, పినపాక, కరప గూడెం, అశ్వాపురం మండలాలకు చెందిన ప్రజలు ఆధార్ మార్పులు చేర్పులు చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఆధార్ క్యాంపులో పలు సేవలు అందుబాటులో ఉంటాయన్నారు . వాటిలో పేరు మార్పు లేదా సవరణ, పుట్టిన తేది సవరణ, లింగం మార్పు, చిరునామా సవరణ, మొబైల్ నంబర్ అప్డేట్, ఫోటో అప్డేట్, బయోమెట్రిక్ అప్డేట్, తల్లిదండ్రుల పేర్లను జోడించడం వంటి సేవలు ఉన్నాయి అని తెలిపారు . ప్రత్యేకంగా 5 మరియు 15 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు బయోమెట్రిక్ వివరాలు తప్పనిసరిగా నవీకరించాల్సి ఉంటుందన్నారు. అలాగే 0–5 ఏళ్ల పిల్లల ఆధార్‌లో తల్లిదండ్రుల పేర్లను జతచేసే అవకాశం కూడా ఈ క్యాంపులో కల్పించనున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. కొన్ని వివరాలు ఆన్‌లైన్ ద్వారా అప్డేట్ చేయవచ్చు, మరికొన్ని మాత్రం ఆధార్ సేవా కేంద్రం నుంచే చేయాల్సి ఉంటుందని, ఉదాహరణకు, చిరునామా మార్పు ఆన్‌లైన్‌లో సాధ్యపడుతుంది కానీ మొబైల్ నంబర్ లేదా పుట్టిన తేది సవరణ వంటి సేవలు కేవలం ఆధార్ సేవా కేంద్రాల్లోనే చేయాలి. కొన్ని సవరణలకు జీవితంలో ఒక్కసారే అవకాశం ఉంటుందని అయన స్పష్టం చేశారు. రాష్ట్రస్థాయి బృందం ఈ కేంద్రంలో అందుబాటులో ఉన్నందున దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న ఆధార్ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని కలెక్టర్ తెలిపారు. నవీకరణకు లేదా సవరణకు అవసరమైన పత్రాలను తీసుకువచ్చి తమ వివరాలను నవీకరణ చేసుకోవాలని అదనపు కలెక్టర్ కోరారు. ప్రతి కేంద్రంలో అవసరానికి తగిన విధంగా ఆధార్ కిట్లు అందుబాటులో ఉంచి వేగవంతంగా సేవలు అందించేలా అధికారులు చర్యలు చేపట్టారు. జిల్లాలో ప్రజలు ఆధార్ సమస్యలను పరిష్కరించుకునే వరకు నిరంతరంగా ఆధార్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ రీజియన్ యు ఐ డి ఐ అసిస్టెంట్ మేనేజర్ మహమ్మద్ సౌభన్, జిల్లా ఈ డిస్టిక్ మేనేజర్ సైదేశ్వర రావు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# పేదల భూములపై రాజకీయ అరాచకం

**ఖమ్మం, మహా:** ఉదయనగర్%ౌ% ఒక మానవతా విపరీత కథనానికి కేంద్ర బిందువు. ప్రభుత్వ భూములను పేదలకు ఇవ్వాల్సిన నైతిక బాధ్యతను మరిచిన అధికార యంత్రాంగం %-% రాజకీయ బలగాల ఒత్తిడికి లొంగి అసైన్ భూములను అక్రమార్కులకు బినామీగా తాకట్టుపెట్టింది. అమాయకుల ఆర్థిక అసహాయతను ఆసరాగా తీసుకుని "తృణప్రహ్వా" ఒప్పించించి పేదల కలలపై పెనుబలాదూర్ వేశారనేది అసలు సంగతి. ఈ భూముల్లో ఇప్పుడు రాజకీయ నేతలు, డాక్టర్లు, రియల్టర్లు వెంచర్‌లు పెట్టి వందల కోట్లకు విలువైన రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని సాగిస్తున్నారు. అధికారుల మౌన సమ్మతం వల్ల %-% ప్రజల హక్కులు అన్యులకు చిక్కిపోయాయి. జిల్లా కలెక్టర్ తాను సీరియస్‌గా ఉన్నానని చెప్పినప్పటికీ, ఆ సీరియస్‌గత హద్దులు కార్యాలయ గోడలకే పరిమితం అయ్యాయా? పేదల భూములు బడా బాబుల కలకాలకు బలి అయ్యాయి. ఉదయనగర్‌లో 150 ఎకరాలకుపైగా విలువైన ప్రభుత్వ భూములు నిరుపేదలకు ఇచ్చిన అసైన్ భూములుగా ఉన్నా%ౌ% ఇప్పుడు అవి బినామీల చేతుల్లోనివయ్యాయి. అసలు లబ్ధిదారులైన పేదలు ఇప్పుడు సైడులో ఉండి, రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు, ప్రభుత్వ ఉద్యోగులు ఆ భూములను దర్జాగా తమ పేరిట మార్చుకొని, కోట్లాది రూపాయల వెంచర్ వ్యాపారానికి మార్గం వేసిన వాస్తవం వెలుగులోకి వచ్చింది.

## తృణప్రహ్వా -మాయా మంత్రంతో భూముల బేరాలు

స్థానికులకు భూములు ఇవ్వడం కాదు వారి భూములనే బలవంతంగా తృణప్రహ్వా లాంటి ఒప్పందాలతో మార్చించారు. చదివిచ్చే వేషంతో, భేరిచ్చే మాయాజాలంతో అసైన్ భూములను చేతకట్టుకున్నారు. అసలు రైతుల నుంచి ఒప్పందాల్ని రాసించుకుని%ౌ% చివరికి వారే రైతులంటూ వేరే వ్యక్తులను తీసుకొచ్చి సంతకాలు చేయించేందుకు ప్లాన్ చేస్తున్నారు. ఇది నేరంగా నమోదు చేసుకోవాల్సిన కుట్రతంత్రమే!

## అక్రమాలకు మద్దతుగా రెవెన్యూ అధికారుల మౌనం

ఈ అక్రమ మార్పిడి వ్యవహారంలో రెవెన్యూ అధికారులు ముఖ్య పాత్రధారులుగా నిలిచారు. పేదల భూములను బినామీలకు అప్పగించినా%ౌ% వాటిపై ఎటువంటి దర్యాప్తు జరగకపోవడమే కాకుండా, ఇప్పటికీ భూముల హక్కుదారులపై స్పష్టత ఇవ్వకుండా సమాధానాలు తప్పిస్తున్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన భూములను అనధికారికంగా విక్రయించినా నెత్తిన వత్తుల్లేకుండా వ్యవహరించడం అధికార వ్యవస్థపై నమ్మకాన్ని బలహీనపరిచే అంశం.

## రియల్టర్ల చేతికి వణికిన ప్రజల భూములు

ప్రస్తుతం ఉదయనగర్‌లో బినామీల పేరుతో ఉన్న భూములు రియల్ ఎస్టేట్ మాఫియాకు ఆశీస్సులు అం దిస్తున్నాయి. వేలలలో అడుగుల వెంచర్‌లు నిమిషాల్లో అమ్ముడవుతుండగా, అసలు భూమి దక్కాల్సిన నిరుపేదలు మాత్రం నిరీక్షణలో ఉన్నారు. డాక్టర్లు, నాయకులు, వ్యాపారవేత్తలు అసైన్ భూములను మటిష్టంగా కొనుగోలు చేసి ప్లాట్లుగా మార్చుకుం టుండగా, పేదలు కాగితాల చుట్టుముట్టే చాపకింద నీరులా బాధపడుతున్నారు.

## రియల్టర్ల చేతికి వణికిన ప్రజల భూములు

ప్రస్తుతం ఉదయనగర్‌లో బినామీల పేరుతో ఉన్న భూములు రియల్ ఎస్టేట్ మాఫియాకు ఆశీస్సులు అం దిస్తున్నాయి. వేలలలో అడుగుల వెంచర్‌లు నిమిషాల్లో అమ్ముడవుతుండగా, అసలు భూమి దక్కాల్సిన నిరుపేదలు మాత్రం నిరీక్షణలో ఉన్నారు. డాక్టర్లు, నాయకులు, వ్యాపారవేత్తలు అసైన్ భూములను మటిష్టంగా కొనుగోలు చేసి ప్లాట్లుగా మార్చుకుం టుండగా, పేదలు కాగితాల చుట్టుముట్టే చాపకింద నీరులా బాధపడుతున్నారు.

# కొత్తగూడెంలో భారీ ర్యాలీ.. విజయవంతమైన సార్వత్రిక సమ్మె



**భద్రాద్రి కొత్తగూడెం జూలై 9 (మహా):** కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక, కర్షణ, ప్రజా హక్కులను కాలరాస్తూ పాలనా సాగిస్తోందని, కేంద్రం తీసుకుంటున్న నిర్ణయాలు, చట్టాలు అన్నివర్గాలకు గుదిబండగా మారుతున్నాయని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, మాస్ లైన్ జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం, న్యూ డిమోక్రసీ జిల్లా నాయకులు గౌని నాగేశ్వరరావు అన్నారు. కేంద్రప్రభుత్వ కార్మిక, ప్రజా వ్యతిరేఖ విధానాలు, కార్మికచట్టాల సవరణ, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కేంద్ర, రాష్ట్ర కార్మిక, ఉద్యోగ సంఘాలు, అసోసియేషన్లు, ఫెడరేషన్ల ఇచ్చిన పిలుపులో భాగంగా ప్రభుత్వ, ప్రైవేటీ రంగ సంస్థల కార్మికులు, ఉద్యోగులు బుధవారం స్వచ్ఛందంగా సార్వత్రిక సమ్మెలో పాల్గొన్నారు. సమ్మె సందర్భంగా పట్టణంలోని ఓల్డ్ డిపో సెంటర్ నుంచి బస్టాండ్ సెంటర్ అమరవీరుల స్తూపం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం జరిగిన సభలో నాయకులు మాట్లాడారు. ఐదు దశాబ్దాల క్రితం పోరాటాలు, ప్రాణ త్యాగాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం యాజమాన్యాలకు, కార్పొరేట్లకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడులుగా మార్చివేసిందని, కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయంతో కార్మికులు పనిగంటలు పరిమితి హక్కు, సంఘం ఏర్పాటు చేసుకునే హక్కు, కనీసవేతనాలు కోల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఎనిమిది గంటల పనివిధానాన్ని రద్దు చేసి శ్రమ దోపిడీకి కేంద్రం తెరలేపిందని విమర్శించారు. ఉపాధి హామీ పథకం ద్వారా 200 రోజులు పని కల్పించి, రూ.600కూలి చెల్లించాలని విపక్షాలు డిమాండ్ చేస్తుంటే కేంద్రం ఈ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తోందన్నారు. రైతాంగా వ్యతిరేఖ చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీ కేంద్రంగా జరిగిన సుదీర్ఘ ఉద్యమం సందర్భంగా స్వామినాథన్ కమిటీ సిఫారసులను అమలు చేస్తామని హామీ ఇచ్చిన కేంద్రం ఆ హామీలను అమలుచేయకుండా దేశ రైతాంగాన్ని మోసం చేసిందని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతూ కార్మికులు, ఉద్యోగులకు ఉపాధి లేకుండా చేస్తోందని, ప్రజలకు చెందాల్సిన సహజ వనరులను పెట్టువాడిదారీ వర్గాలకు కట్టబెడుతోందని విమర్శించారు. కేంద్రం తీసుకువచ్చిన జోవో 21తో లక్షలాది మంది మోటారు కార్మికులు నష్టపోయే పరిస్థితులు నెలకొన్నాయని, ధరల భారంతో పేద, మధ్యతరగతి వర్గాలు సతమతమవుతుంటే కేంద్రానికి చీమకుట్టినట్లైనా లేదన్నారు. కేంద్రం తీరుకు నిరసనగా జరిగిన సమ్మె విజయవంతమైందని, ఈ సమ్మె కేంద్రానికి గుణపాఠం కానుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సిపిఐ, ఏఐటీయూసీ నాయకులు నరాటి ప్రసాద్, చంద్ర నరేంద్రకుమార్, కంచర్ల జమలయ్య, వంగ వెంకట్, వాసిరెడ్డి మురళి, భూక్యా శ్రీనివాస్, రమణమూర్తి, సిపిఎం, సిఐటియు నాయకులు ఏజే రమేష్, మధు, భూక్యా రమేష్, లిక్కి బాలరాజు, న్యూ డిమోక్రసీ, మాస్ లైన్, ఇఫ్టూ, టియుసిఐ నాయకులు సంజీవ్, మల్లికార్జున్, సారంగపాణి, సురేందర్, యాకుబ్ శావళి, కెచ్చెల రంగయ్య, కందగట్ల సురేందర్, ఏఐటీయూసీ నాయకులు గౌనె మని, విజయలక్ష్మి, అమర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.